**25. సర్పంచు అధికారములు, కృత్యములు :** ఈ చట్టము ద్వారా లేక ఈ చట్టము క్రింద వేరు విధముగా నిబంధన చేయబడిననే తప్ప, సర్పంచు -

(ఎ) ఉప సర్పంచు పదవిలో ఖాళీ ఏర్పడిన తేదీ నుండి ఒక మాసములోపల ఉపసర్పంచు ఎన్నిక కొరకు ఏర్పాట్లు చేయవలెను;

(బి) గ్రామ పంచాయతీ యొక్క రికార్డులను చూచుటకు పూర్తి హక్కు కలిగియుండవలెను;

(సి) గ్రామ పంచాయతీ యొక్క లేక దాని ఏదేని కమిటీ యొక్క తీర్మానములను అమలు పరచు ప్రయోజనము కొరకై కార్యనిర్వహణాధికారి ఎవరైన ఉన్నచో, అతనిపై పరిపాలనాత్మక నియంత్రణాధికారమును వినియోగించవలెను;

(డి) ఈ చట్టము ద్వారాగాని, ఈ చట్టము క్రింద చేసిన నియమముల ద్వారా గాని సర్పంచుకు నిర్దిష్టముగ ఒసగిన అన్ని అధికారములను వినియోగించవలెను లేక అతనికి నిర్దిష్టముగ అప్పగించిన అన్ని కృత్యములను నిర్వర్తించవలెను;

(ఇ) గ్రామ పంచాయతీ అధికారిత ప్రాంతములో గల ఏదేని గ్రామము యొక్క ఏ గ్రామాభివృద్ధి అధికారియైనను, అట్టి గ్రామము లేక అందులోని ఎవరైనా వ్యక్తి లేక ఆస్తి విషయములో విహితము చేయబడునట్టి వర్గముల లోనికి వచ్చు ఏ విషయమును గురించి గాని, ఈ చట్టపు ప్రయోజనముల కొరకు కావలసిన ఏ సమాచారమునైనను అందజేయవలసినదిగా కోరవచ్చును;

(ఎఫ్) 16 నుండి 20 వరకు గల పరిచ్ఛేదముల క్రింద ఎవరైనా సభ్యుడు ఏదైనా నిరర్హతకు గురియైన ప్రతి సందర్భమును జిల్లా పంచాయతీ అధికారికి తెలియజేయవలెను; మరియు

(జి) గ్రామ పంచాయతీ యొక్క ఏదైనా తీర్మానములో ఈయబడిన మంజూరు నిబంధనల మేరకు మాత్రమే వ్యవహరించవలెను.

Scanned by CamScanner